# తాష్కెంట్ ఒప్పందానికి ఎదురుతిరిగింది పాకిస్థాన్!

## ఈ పరిస్థితిలో రష్యా ఏమిచేస్తుంది?

చైనా అధ్యక్షుడు, విదేశాంగమంత్రి, బహుశా ఈ సంవత్సరంచివరికి, పాకిస్తాన్ వచ్చి వెళ్ళగలరు. ఇది స్టేట్ విజిట్! రెండు ప్రభుత్వాల మధ్య ఘనమైన బాంధవ్యం ఏర్పడితే సలాంఛనంగా ఒక ప్రభుత్వముఖ్యులకు మరొక ప్రభుత్వంచేసే సత్కారం జరుగుతుంది–స్టేట్ విజిట్ అంటే. ఆ విజిటర్లు పశ్చిమ పాకిస్తాన్ పర్యటించి, అవల ఆఫ్ఘన్ సీమలో తిరిగి, తూర్పు పాకిస్తాన్ ప్రవేశించెదరు.

అయూబ్, భుట్టో గారలు గతవర్షం చైనాకు వెళ్ళివచ్చిరిగదా, అందుకై అవైపు నుంచి ఈ పర్యటన జరుగుతున్నది.

ఈ వృత్తాంతం రాయిటర్ద్వారా మార్చి 22 న చేరింది.

. . .

ఇక ఈ వార్త ను వినండి. అసోసియేటెడ్ ప్రెస్ వాషింగ్టన్నుండి మార్చి 22 న పంపిన వృత్తాంతం: 'ఆర్థిక, రాజకీయ విషయాలన్నీ, వీత్నాం–కాశ్మీర్ సమస్యలతోసహా అమెరికా అధ్యక్షుడు జాన్సన్, ఇండియా ప్రధాని ఇందిరాగాంధి

### నాదం... నాదం...

వేణు బ్రహ్మరి

రాగల సోమవారం మొదలుకొని రెండు రోజులు చర్చించెదరు (ఈ పంక్తులందే లోపల ఆ సమావేశం ముగిసివుంటుంది.)

–దే. బ్రి)

చర్చించే (అనగా చర్చించిన) అంశాలలో ముఖ్యమైనది అమెరికాయిచ్చే ఆర్థిక మిలిటరీసాయం, అదనంగా ఆహారపు అందుబాటు. అయూబ్ ఖాన్తో గత డిసెంబరులో జాన్సన్ గావించిన చర్చలంత క్లిష్టమైనవిగావీ వర్చలని అంటున్నారు. భారతదేశానికి ఆయుధాల సహాయం అధికంగా అమెరికా చేయడంలేదు. అంతేగాక చైనా–ఇండియా వైరుధ్యం స్పష్టం. చైనా – పాక్మైత్రివంటి క్లిష్ట సమస్య ఇండియా విషయంలో అమెరికాను ఎదుర్కోవడంలేదు.



రష్యా ప్రధాని కొసిగిన్ ఏమి చేస్తారు?

. . .

ఈవార్తనుకూడా వినండి. మాస్కో–మార్చి 22, సోవియట్ రష్యాపార్టీపత్రిక ప్రావ్దాలో నిన్న ప్రకటితమైన ఒక వ్యాసంలో భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యవాదంనుంచి విముక్తి పొందినతర్వాత పూర్వపు పరిపాలనవలన కలిగిన దిక్కులన్నింటినీతొలగించుకొనినూతన జీవనాన్ని పొందుతున్నదని వ్యాఖ్యానించింది. భారతదేశం సాధించిన ఘనవిజయాలను, ఇంకా అది యెదుర్కోవలసిన కొన్ని సమస్యలను ఆ వ్యాసంలో పేర్కొనడం జరిగింది.

. . .

పైని ప్రస్తావింప బడిన వార్తలను బట్టి, ప్రావంచికంగా భారత–పాక్సీమల భవిష్యత్తు ఎట్లుండునో ఊహింపవచ్చునా?

పాక్ధోరణి తాష్కెంట్ ఒప్పందాన్ని కొంతవరకు అమలుపరచి మళ్ళీ తిరగబడిపోయిందని తెలిసిపోతుంది. ప్రపంచ సంస్థలో ఆ ఒప్పందాన్ని రిజిస్టర్ చేయడాని కి మనం పూనుకుంటే, పాకిస్తాన్ కలిసిరాలేదు. కార్యదర్శి థాంట్ దిన్న పాన్ని అలకించి పాక్ ప్రతినిధి రిజిస్ట్రీ జరిగే లాంఛన సమయంలో హాజరుగా వుండడానికి అంగీకరింపబడినది.

చైనా ముఖ్యుల పాక్ రాకవలన రష్యామీద మరింత ఒత్తిడితెచ్చి కాశ్మీర్ సమస్యలో మరికొంత లాభాన్ని పొందవలెనని పాక్ప్రభువులు యోచిస్తున్నారట.

—తరువాయి 6 వ పేజీలో

## లోకసంచారి

★ త్రిశంకుస్వర్గంలో ఘన ఘనుడు!

★ ఆఫ్రికాలో అరబ్ రిపబ్లిక్వలె–యూరప్లో యుగోస్లావియావలె–ఆసియాలో ఇండొనీషియా సిద్ధం?

★ వీత్కాంగ్ ఆవేదన–చైనా వినోదం

ఆర్మీ గుంపును తరిమివేసి, మీ విద్యుక్తధర్మాన్ని నెరవేర్చండి–అని ప్రజలకు ఉంక్రుమా దేశాంతరంనుంచి విజ్ఞప్తి చేశాడు. గినీ రాజ్యపాలకులు ఇతడికి భక్తులు. ఈ సీమలోనుంచి సేన ఘన రాజ్యంలోకి పోవచ్చుగాని మధ్యలోవున్న ఐవరీకోస్ట్ రాజ్యం అడ్డంవస్తుంది.

ఆఫ్రికా రాజ్యాలలో ఇతడికి ఎన్నదగిన బలం చేకూరలేదు. రష్యా జారవిడిచింది. చైనా సాయం పనికిరాదు. త్రిశంకుస్వర్గాన వున్నాడీఘనుడైన మాజీ ఘననాయకుడు!

. . .

ఇండొనీషియా ఏ వైపోతున్నదంటారా? వినండి. చైనాతో పొత్తు స్నేహం స్కరమని భావించిన సుబాండ్రియో మరి పదిహేనుగురు మంత్రులు బందిఖానాలో వున్నారు. సుబాండ్రియో స్థానే విదేశాంగమంత్రిగా డాక్టర్ అడాం మాలిక్ వచ్చాడు.

—తరువాయి 6 వ పేజీలో

ఒంగోలు వార్తలు ★★★

# ఒంగోలు అభ్యర్థులు

## —వదంతులు, వూహాగానాలు

జనరల్ ఎన్నికలు ఎంతో దూరాన వున్నా, అప్పుడే అభ్యర్థులపేర్లు మాత్రం అందరి నోళ్ళలో నానుతున్నది. ఈ కారణంగా రాజకీయ సంచలనం బాగనే కనుపిస్తున్నది.

ఒంగోలు పట్టణస్థానానికి సమితి అధ్యక్షుడు శ్రీ పోతుల చెంచయ్య, టవున్ కాంగ్రెస్ ప్రెసిడెంటు శ్రీ బి. వెంకటేశ్వర రెడ్డి, దేవరపల్లి పోలిరెడ్డి, చింతా రామచంద్రారెడ్డి పేర్లు ప్రస్తావనలో వున్నాయి. ప్రతిపక్ష అభ్యర్థిగా డాక్టరు బి. వి. ఎల్. నారాయణ గారుంటారు. లెఫ్ట్కమ్యూనిస్టు అభ్యర్థిగా శ్రీ సూదనగుంట సింగయ్య, లేక శ్రీ మాదాల నారాయణస్వామిగారల పేర్లు వినబడుతున్నది. ప్రతిపక్షాల వారందరి సహకారం వుంటేనే డాక్టరు నారాయణగారు వుంటారని, లేకుంటే వారువిరమించుకోవచ్చునని ఒకమాట. స్వతంత్ర పార్టీ అభ్యర్థి ఎవరైంది 3 తేది మేదరమెట్లలో జరగబోవు సమావేశంలో తేలవచ్చునంటున్నారు.

సంతనూతలపాడు రిజర్వుడు స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థులుగా రాజ్యసభ సభ్యుడు శ్రీ వి. సి. కేశవరావు, శ్రీ ఆరేటి కోటయ్య పేర్లు; లెఫ్ట్కమ్యూనిస్టు శ్రీ తవనం చెంచయ్య, రైట్కమ్యూనిస్టు శ్రీ వై. సుధాకరరావు; స్వతంత్రపార్టీ శ్రీ గుంటూరు గోవిందరావు పేర్లు గాలిలో వున్నాయి.

అద్దంకికి కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ మోపర్తి వున్నయ్యచౌదరి; స్వతంత్రపార్టీ అభ్యర్థిగా శ్రీ నాగినేని వెంకయ్య; రైట్ కమ్యూనిస్టు అభ్యర్థిగా శ్రీ సాతాని వెంకటస్వామి వుండవచ్చునని వూహ. లెఫ్ట్ కమ్యూనిస్టు అభ్యర్థి పేరు బయటకు రాలేదు.

. . .

సంతనూతలపాడు కాంగ్రెస్ అభ్యర్థిత్వానికి సంబంధించి ఒక మాటున్నది. శ్రీ కేశవరావు రాజ్యసభ సభ్యుడు; వారి సభ్యత్వ గడువు 1968 వరకు వున్నది. వారిప్పుడు దాన్ని వదలుకొని, శాసనసభకు పోటీ చేయడమంటే, మంత్రిత్వం వంటి వున్నతపదవి అవకాశం ఏదైనా వుంటే సరేకాని, లేకుంటే వారికిశ్రమ అనవసరం. అలాంటి వున్నతావకాశం ఏదైనావుంటేదాని, వారు శాసనసభ అభ్యర్థిత్వానికి దరఖాస్తు పెట్టుకోకపోవచ్చు. ఇప్పుడు దరఖాస్తువేసేవారిలో

—తరువాయి 8 వ పేజీలో

**** నేడే చూడండి ****

అన్నపూర్ణావారి

ఆత్మగౌరవం

నిర్మాత డి.మధుసూదనరావు

దర్శకుడు కె.విశ్వనాధ్



సంగీతం రాజేశ్వరరావు

ఫొటోగ్రఫీ సెల్వరాజ్

నవయుగ విడుదల

NVKR

